GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 233 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 18-02-2025 | పేజీలు : 3

# ఏపీపై ఓ కన్నేయండి

## ఎక్కువ నీటిని తరలించకుండాలి

- పంటలకు నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**టి మీడియా,ఫిభ్రవరి 17,హైద్రాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగునీటి విడుదలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని చెప్పారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్ర మంతటా అన్ని ప్రాంతాల్లో సాగు, తాగునీరు,

**రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని పంటలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారు.**


విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని, వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి జిల్లాల వారిగా అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదలపై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో వెంటనే సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి,




తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.
శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.
నిర్ణీత కోటా కంటే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. టెలిమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. టెలిమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలిమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా గారిని ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులను ఆదేశించారు.

## దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం

- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన



**టీ మీడియా, ఫిబ్రవరి 17, న్యూ ఢిల్లీ :**
దేశ రాజధాని ఢిల్లీ, తోపాటు.. ఘజియాబాద్, నోయిడా, ప్రాంతాలలో సోమవారం తెల్లవారు జామున భూకంపం సంభవించింది. ఉదయం 5.36 గంటల ప్రాంతంలో ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాలలో రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రతతో ప్రకంపనలు సంభవించాయి. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మో లజీ ప్రకారం, న్యూఢిల్లీ కేంద్రంగా భూకంపం ఐదు కిలోమీటర్ల లోతులో సంభవించింది. ధౌలా కువాన్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ సమీపంలో భూకంప కేంద్రం ఉందని అధికారులు గుర్తించారు. అయితే దేశ రాజధానిలో భూకంపం సంభవించడం తో ప్రజలు తీవ్ర ఆందోళన కు గురయ్యారు. ఇళ్లు కంపించడంతో ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భూకంపం సంభవించిన కొన్ని గంటల తర్వాత, ప్రధాని స్పంది స్తూ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా జాగ్రత్తలు పాటిం చాలని కోరారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్‌ట్విట్టర్,లో పోస్ట్ చేశారు. పోస్ట్‌లో.ఢిల్లీ, సమీప ప్రాంతాలలో ప్రకంపనలు సంభవించాయి. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉంటూ భద్రతా జాగ్రత్తలు పాటించాలి. మరిన్ని ప్రకంపనలు సంభవించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. అధికారు లు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు అని ప్రధాని అన్నారు.




## ఇందిరమ్మ లబ్ధి దారులకు డబుల్ బెడ్ రూమ్స్

### లిస్ట్‌లో ఉన్నవారికి త్వరలోనే మంజూరు

**టి మీడియా, ఫిబ్రవరి 17,హైదరాబాద్ బ్యూరో :**
గత ప్రభుత్వం నిర్మించి కేటాయించని రెండు పడక గదుల ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఎల్-2 జాబితాలోని వారికి ఇవ్వాలని సర్కార్ కసరత్తు ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన ఇంటింటి కులగణన సర్వేతో ఇందిరమ్మ యాప్‌తో చేసిన సర్వేను సరిపోల్చుకుని ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ఎల్-1, ఎల్-2, ఎల్-3గా విభజించింది.ఎల్-1లో సొంత స్థలం ఉన్న 21.93 లక్షల మందిని చేర్చారు. వీరందరికీ ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షల చొప్పున అందించనుంది. ఎల్-2లో సొంత స్థలాలు లేని 19.96 లక్షల మంది ఉన్నారు. వీరికి రాబోయే ఆర్థిక సంవత్సరంలో స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి కావాల్సిన రూ.5 లక్షల చొప్పున ఇవ్వనుంది. అయితే వీరిలోనే కొందరికి మిగిలిపోయిన రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని భావిస్తోంది. ఎల్-3లో ఇల్లు ఉండి దరఖాస్తు చేసుకున్న వారున్నారు.



### రాయితీ కల్పించి నిర్మాణాలు

గత ప్రభుత్వం పదేళ్లలో 2.36 లక్షల రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో 1.58 లక్షల ఇళ్లను పూర్తి చేసింది. వీటిలోనూ 1.36 లక్షల ఇళ్లను పంపిణీ చేసింది. మిగతావి అలానే ఉన్నాయి. మరికొన్ని వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. వాటిని పూర్తి చేయడానికి గుత్తేదారులతో హౌసింగ్ బోర్డు సంప్రదింపులు జరుపుతోంది. చాలామంది గుత్తేదారులు బిల్లులు రాకపోవడంతో మధ్యలోనే పనులు నిలిపేశారు. వారు మళ్లీ ముందుకొస్తే ఇసుకతో పాటు ఇతర రాయితీలు ఇచ్చి నిర్మాణాలు పూర్తి చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది.
ఆర్థిక భారం తగ్గించుకునే యోచనలో : ఎల్-2లో పెద్దఎత్తున దరఖాస్తుదారులు ఉండటంతో ఈ ఇళ్లను కేటాయిస్తే కొంతమేర ఆర్థిక భారం కూడా తగ్గే అవకాశం ఉందని యోచిస్తోంది. ఇందులో భాగంగా నియోజకవర్గాల వారీగా మధ్యలో ఆగిపోయిన, పూర్తయిన ఇళ్ల సమాచారాన్ని సేకరించింది. అక్కడక్కడ రెండు పడక గదుల ఇళ్లకు లబ్ధిదారుల పేర్లను ప్రకటించినా వారికి కేటాయింపు చేయలేదు.


### స్థానిక నేతలపై ఒత్తిడి

ఈ నేపథ్యంలో మరోసారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వారు అర్హులైతే వారికే కేటాయించి, మిగతా ఇళ్లను ఎల్-2 జాబితాలోని వారికి ఇవ్వనున్నారు. స్థలం, రూ.5 లక్షలు తీసుకోవడం కంటే నిర్మాణం పూర్తయిన ఇంటిని వెంటనే దక్కించుకోవడమే మేలని భావిస్తున్న దరఖాస్తుదారులు, వాటిని తమకే కేటాయించాలని రాజకీయ నేతలను ఒత్తిడి చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం గ్రామసభలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారమే లబ్ధిదారులను ప్రకటిస్తామని అంటోంది.

## దేవాలయాలు ఆదాయ వనరులు

- సీఎం చంద్రబాబు

**టి మీడియా,ఫీభ్రవరి 17,అమరావతి :**
దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులు: సీఎం చంద్రబాబుపీ-4 విధానంలో దేశంలో మౌలిక వసతులు మరింత పెరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచామని 7 నెలల్లోనే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. అర్చకులకు జీతాలు ఇస్తున్నామని వేదపాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి గొప్ప రాజధాని కట్టుకుంటున్నామని అమరావతి అన్ని రంగాల్లో గొప్పగా ఉండాలనేది మా ఆకాంక్ష అని అన్నారు. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.కుటుంబ వ్యవస్థ మనదేశానికి అతిపెద్ద బలమని సీఎం అన్నారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర అని కొనియాడారు. ఏపీలోని



దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని అప్పట్లో ఎన్టీఆర్ ప్రారంభించారని తెలిపారు. దేశ విదేశాల్లో బాలాజీ ఆలయాలు పెరుగుతున్నాయని ముందు ముందు ఇంకా పెరగాలని అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారని కొనియాడరు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని దేశంలో యువత ఎక్కువగా ఉండటం మనకు మరో అదృష్టమని అన్నారు. 2047 నాటికి మనం నెంబర్ వన్ లేదా నెంబర్ టూకు చేరుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.కుంభమేళాలో 55 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతికి వచ్చిన అందరికీ స్వాగతం. ఇవాళ ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు తయారవుతున్నాడు. టెక్నాలజీ వినియోగంతో మనం మరింత ముందుకెళ్లాలి. అంతే కాకుండా ఆధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ఎందరో భక్తులు రూ.కోట్ల విరాళాలు ఇస్తున్నారు. ఆ విరాళాలను పేదల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తున్నాము.- చంద్రబాబు, సీఎం

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపండి

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- విజిలెన్స్ దాడులు చేపట్టాలి

**టి మీడియా, ఫిబ్రవరి 17,హైదరాబాద్ బ్యూరో :**
ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇసుక రీచ్‌లను తనిఖీలు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలను సీఎం మరోసారి ఆదేశించారు. ఓవర్‌లోడ్, అక్రమ రవాణపై విజిలెన్స్ దాడులు చేయాలని స్పష్టం చేశారు. ఇసుక అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఇసుక అక్రమ రవాణపై ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు ఇచ్చారు. ఇసుక బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణకు అడ్డుకట్ట వేసే బాధ్యత జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలకు హైదరాబాద్ పరిసరాల్లో హైడ్రాకు అప్పగించారు. ఇసుక రీచ్‌ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్?లు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేసేలా చర్యలు చేపట్టాలని



అన్నారు. ఇసుక అక్రమ రవాణ జోరుగా సాగుతు న్నాయన్న ప్రచారంతో తాజాగా ముఖ్యమంత్రి ఇవాళ మరోసారి ఆదేశించారు.

### గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్ష

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ నెల 10న గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన సీఎం అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలని, ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభించాలి

- గృహ నిర్మాణ సంస్థ యం.డి వి.పి. గౌతం




**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ అవుతాయి పైరవీదారులను ఆశ్రయించవద్దు - రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యం.డి వి.పి. గౌతం తెలిపారు.గ్రామ సభల ద్వారా ఆమోదం పొంది ఇందిరమ్మ ఇళ్లు అనుమతి పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించు కునేందుకు పనులు ప్రారంభించాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యం.డి. వి.పి. గౌతం సూచించారు. సోమవారం వనపర్తి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి కొత్తకోట మండలం రామనాథపురం, వనపర్తి మండలంలోని అప్పాయపల్లి గ్రామాలను సందర్శించి లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. అప్పాయిపల్లి గ్రామంలో లబ్ధిదారులు సువర్ణ, వరలక్ష్మి ల ఇండ్లను సందర్శించి, వారి ఆర్థిక స్థితిగతులు తెలుసుకున్నారు. అప్పాయి పల్లి, రాజాపేట గ్రామాల్లో ఇదివరకే ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఆ ప్రాంతంలో కనీస మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరగా, సానుకూలంగా స్పందించారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నమూనా హౌస్ ను పరిశీలించారు. ఆ తర్వాత వనపర్తి జిల్లా ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్లో హౌసింగ్ సంస్థ అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఎం డి గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు వేగంగా నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ.5.00 లక్షల విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ అవుతాయని, పైరవీదారులను ఆశ్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. మార్చి 31 లోపు లబ్ధిదారులకు మొదటి విడత చెల్లింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, ఆదిశగా లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభిస్తే మొదటి విడత చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు.

లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన వెంటనే మొదటి దశ నిర్మాణానికి సంబంధించి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మొబైల్ యాప్ ద్వారా ఫోటోలు తీసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. ప్రతి దశలో పంచాయతీ కార్యదర్శులు ఫోటోలని పంపించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవోలు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు పంపే ఫోటోలను ఎంపీడీవోలు, ఏఈలు సూపర్ చెక్ చేయాలని సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్దేశిత డిజైన్ ఏమీ లేదని, 400 చదరపు గజాలలో వారికి నచ్చిన విధంగా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చని చెప్పారు. ఇప్పుడు మండలానికి ఒక గ్రామంలో ఇండ్ల నిర్మాణం ప్రారంభం అయిందని, మిగతా గ్రామాల్లో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ త్వరలోనే లబ్ధిదారులకు సమావేశం ఏర్పాటు చేసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించుకుని, మార్చి 31వ తేది లోపు మొదటి దశ పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పైలట్ గ్రామాలు కాకుండా మిగతా అన్ని గ్రామాల్లోనూ నిజమైన అర్హుల జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణం కోసం ఇసుక గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, దగ్గర్లోని రీచ్ నుంచి ఎమ్మార్వో అనుమతి ద్వారా ఉచితంగా ఇసుకను పొందవచ్చని చెప్పారు. లబ్ధిదారులు ట్రాన్స్పోర్ట్ భరించుకొని ఇసుకను పొందవచ్చు అని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, హౌసింగ్ అధికారులు విఠోబా, పర్వతాలు, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, ఎమ్మార్వోలు రమేష్ రెడ్డి, కిషన్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృక్షారచనతో కెసిఆర్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర సాధకులు,మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఘనంగా జరిగాయి. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంచి అనంతరం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో హరితహరంలో బాగంగా వృక్షార్చనా చేపట్టడం జరిగింది.అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్,బి.లక్ష్మయ్య,కురుమూర్తి యాదవ్, నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ నాగన్న యాదవ్ కంచె.రవి, ఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్,రమేష్ నాయక్,గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి, ఇమ్రాన్,సూర్యవంశపు .గిరి,హేమంత్ ముదిరాజ్, జోహేబ్ హుస్సేన్,చిట్యాల. రాము,సునీల్ వాల్మీకి, ఆరీఫ్, పాషా, కవితా నాయక్,బండారు.శ్వేత,బాగ్యరాజ్, జానం పేట.శ్రీను,క్రాంతి కుమార్,రామస్వామి, వజ్రాల.రమేష్,ఇంతియాజ్, శివ లక్ష్మణ్, అలీం, భాను తదితరులు పాల్గొన్నారు.కేక్ కట్ చేసి కె.సి.ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి , విద్యార్థి, సోషల్ మీడియా ప్రతినిధులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి, యువజన,సోషల్ మీడియా ప్రతినిధులు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని నిరంజన్ రెడ్డి పిలుపు నిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ ఇవ్వాలి

- షూస్ లేకపోవడం వల్ల తారతమ్యం ఏర్పడుతుంది



**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ సామాజిక నాయకులు దయానంద్ ముదిరాజ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు.ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎందుకు షఉస్ ఇవ్వలేకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు షఉస్ లేకుండా వెళ్లడానికి గ్రహించారు. ఒక విద్యార్థి ఎదుగుదలపై చుట్టూ ఉన్న పరిసరాల ప్రభావం ఎంతగానో ఉంటుంది. విద్యార్థి యొక్క పర్సనాలిటీ డెవలప్మెంట్ అనేది చాలా ముఖ్యం. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో టై, బెల్ట్ , షఉస్ విద్యార్థులకు అందేలా చొరవ చూపాలని ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించే విద్యార్థులు బడుగు బలహీన వర్గాల పిల్లలని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వంతో పాటు దాతలు కూడా సహకరిస్తే మన ఊర్లో మన ప్రభుత్వ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. షఉ లేకపోవడం వలన విద్యార్థులకు తారతమ్యం ఏర్పడుతుంది.నేడు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆలోచించాలని విద్యార్థి యొక్క పర్సనల్ అపీరియన్స్ పై దృష్టి సాగించాలి. ఉపాధ్యాయులకు పూర్తిగా తల్లి దండ్రులు సహకరించాలని కోరారు. ఒక విద్యార్థి యొక్క బాధ్యత తల్లి దండ్రుల తర్వాత గురువు పై ఉంటుంది. ఈ అంశం పై విద్యార్థి సంఘ నాయకులు కూడా దృష్టి సాగించి సహకరిస్తే భావితరాలకు మార్గదర్శకులుగా ఉంటారని కోరారు.



## ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**టీ మీడియా ,ఫిబ్రవరి 17 ,ఆత్మకూర్:**

తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మక్తల్ తొలి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసరం ఆత్మకూరు మండలం స్థానిక గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు మండల మున్సిపల్ నాయకులు. అనంతరం పార్టీ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించారు, ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బి.ఆర్.యెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ మాజీ ఎంపీపీ బంగారు శీను, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి ఆత్మకూరు మండల నాయకులు, విద్యార్థి యువజన నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 17, మక్తల్ :**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం పెద్ద కడుమూర్ గ్రామంలో బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయ నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా" వాకిటి శ్రీహరి, ప్రతిష్ఠాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దేవాలయ కమిటీ సన్నాయి మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా దేవస్థాన అర్చకులు ఎమ్మెల్యే కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తరువాత దేవాలయ కమిటీ ఎమ్మెల్యే గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జలంధర్ రెడ్డి, బాల కృష్ణ రెడ్డి,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి,చంద్రకాంత్ గౌడ్, చెన్నయ్య సాగర్ కు శాలువలు,మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో నర్వ మండల నాయకులు క్రిష్ణ రెడ్డి, శరనప్ప వివేక వర్ధన్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, కిరణ్ ప్రకాష్ రెడ్డి,బలరాం గౌడ్,రవీందర్ రెడ్డి, యంకి వేంకట్ రెడ్డి,అశోక్ , ఫజల్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేషనల్ కబడ్డీ టోర్నమెంట్‌కు శివకృష్ణ ఎంపిక



**టీ మీడియా,ఫిబ్రవరి 17, ఆత్మకూరు :**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు టి.శివకృష్ణ ఒరిస్సా రాష్ట్రంలో కటక్ లో జరగబోయే 71 వ ఆల్ ఇండియా సీనియర్ నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ కు తెలంగాణ రాష్ట్ర తరపున ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా దేశాయి సరళ దేవి లక్ష్మారెడ్డి క్రీడా ప్రాంగణం తరపున దేశాయి పద్మజా రెడ్డి మూలమల్ల కబడి సీనియర్ క్రీడాకారులు ధర్మారెడ్డి,ఎల్లవ్వ,చంద్రశేఖర్ గౌడ్,అశోక్,శ్రీను, వెంకట్ రాములు,పలువురు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

# విశ్వకర్మ యోజన లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యు) జి. వెంకటేశ్వర్లు కి వినతి



**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్య) జి. వెంకటేశ్వర్లు కి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు ఆధ్వర్యంలో చిట్యాల గ్రామం వనపర్తి మండలం లబ్ధిదారులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ వ్యవస్థను ధాటికి ప్రాబల్యం కోల్పోతున్న 18 గ్రామీణ చేతివృత్తులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన తో దళారి వ్యవస్థకు అవకాశం లేకుండా ఆన్లైన్ దరఖాస్తులను స్థానిక సంస్థల ద్వారా గుర్తించి ఎంఎస్ఎంఇ ఆధ్వర్యంలో చేతి వృత్తుల వారికి శిక్షణ, శిక్షణ సమయంలో రోజుకు 500/- గౌరవ వేతనం శిక్షణ అనంతరం 15000/- టూల్ కిట్ , సర్టిఫికెట్ అందజేసి సంబంధిత బ్యాంకుల ద్వారా మొదటిసారి రుణాన్ని18 నెలల వ్యవధిలో లక్ష రూపాయలు, రెండవ దశలో 30 నెలల వ్యవదితో మూడు లక్షలు ఇప్పించే విధంగా ఏర్పాటు చేసిన విశ్వకర్మ యోజన లో గ్రామీణ ప్రాంతాల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను గుర్తించి వారికి శిక్షణ ఇప్పించడంలో సంబంధిత శాఖల సమన్వయంలో జిల్లాలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో దరఖాస్తుదారులు గ్రామ సచివాలయాలు ఎంపీడీవో కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని జరిగిన సమన్వయ లోపాన్ని గుర్తించి లబ్ధిదారు ఎంపికలు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోవాలని గౌరవ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వెంకటేశ్వర్లు ని ప్రజావాణి ద్వారా కోరడం జరిగిందని జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పేర్కొన్నారు. ప్రజావాణిలో బిజెపి వనపర్తి మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఆయా చేతివృత్తుల వారు పోతు తిరుపతయ్య, మోడల శ్రీనివాసులు, వడ్డే వెంకటయ్య, మండల రామకృష్ణ, పెద్ది రమేష్, ఎత్వంకోటి టైలర్ కురుమయ్య, మండల వెంకటేష్, ఉద్దాల యాదగిరి , సూగురు వీరేష్, బోయ రాజు, కొమ్ము మాసయ్య , పడకుల శీను తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య పరిస్థితి అడిగి మనోధైర్యం ఇచ్చిన వెంకటేష్

**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**


వనపర్తి పట్టణం 21వ వార్డుకు చెందిన ఆగు పోగు శేషన్నకు పక్షవాతం రావడం జరిగింది. గత కొన్ని రోజులుగా వారి ఆరోగ్య పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉన్నందున విషయం తెలుసుకున్న 21 వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ , వార్డు పెద్దలు వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజు, మన్నెమ్మ, లలితమ్మ అందరు కలిసి ఆగుపోగు శేషన్న ను ఇంటి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది.



## కేసిఆర్ జన్మదిన వేడుకలు

**టీ మీడియా,ఫిబ్రవరి 17, దేవరకద్ర:**

దేవరకద్ర నియోజకవర్గం లోని దేవరకద్ర మండల కేంద్రంలో మరియు చింతకుంట కౌకుంట్ల మండల కేంద్రం లో బాణా సంచా కాల్చి కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రి లో పెషేంట్లకు బ్రేడ్లు పండ్లు, స్కూల్ పిల్లలకు పలకలు నోట్బుక్కులు పంపిణీ చేసిన చిన్న చింతకుంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోట రాములు, కౌకుంట్ల మండల అధ్యక్షుడు కేబిఆర్ గౌడ్ మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి దశరథ్ రఘు మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్ మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 17, మక్తల్ :**

మక్తల్ నియోజకవర్గ కేంద్రం ఎమ్మెల్యే నివాసంలో మాగనూరు,మక్తల్ మండలకు సంబంధించి సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి , కేబీఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి మరియు మక్తల్ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

- రోగం నయం చేయడమే మెడికవర్ లక్ష్యం



**టీ మీడియా,ఫిబ్రవరి 17,గోదావరిఖని :**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్,నగర కార్యదర్శి కే.కనకరాజు లు ముఖ్య అతిథులు గా హాజరైనారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ...అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విద్యారంగ సమస్యల పరిష్కారంతోపాటు, ప్రజల ఆరోగ్య పరిస్థితులను కూడా తెలుసుకొని, ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసి, అనుభవజ్ఞులైన డాక్టర్ల, బృందంతో వైద్యం అందించడం జరిగిందని ఆయన అన్నారు.అదేవిధంగా అధునాతన పరికరాలతో బీపీ,షుగర్, ఈసీజీ పరీక్షలు కూడా చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శనిగారపు చంద్రశేఖర్, మార్కపూరి సూర్య,ఆసాల రమ, శనిగారపు తిరుమల, అబ్దుల్ కరీం,ఎజ్జ రాజయ్య,ఏఐఎస్ఎఫ్ నగర %ఉ%అధ్యక్ష కార్యదర్శులు ఎల్కపల్లి సురేష్,మాతంగి సాగర్, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ వంశీ ఎంబిబిఎస్,బృందం శ్రీకాంత్,సరస్వతి,శిరీష, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి , ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణ కేంద్రంలో ఎస్ఎల్వై పంక్షన్ హాల్లో సుమన్ రెడ్డి %ఉ% కల్పన ల కూతుర్లు యశస్విని, సహస్ర ల పుట్టు చీర కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై యశస్విని, సహస్ర లను అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ బాబా, అబ్దుల్లా, స్టేట్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రవి కిరణ్, విజయబాబు, వెంకటేష్, పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక వైద్య నిపుణులసూచనలు



**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లే శ్రీనివాసులు ఆదేశాల మేరకు చిన్నంబావి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల యందు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ పుష్పలత విద్యార్థినుల ఉద్దేశించి పరీక్షల గురించి సాధించాల్సిన లక్ష్యాలు, పరీక్షలను ఎదుర్కొనడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూ చదువు పట్ల ఒక సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ముఖ్యంగా, మానసిక ఒత్తిడిని తగ్గించే కార్యక్రమాలు, యోగా సాధన, ఆటలు, మరియు లక్ష్యాలను చేరుకోవడానికి సహాయపడే పద్ధతులను అనుసరించాలని సూచించారు.పరీక్ష కోసం సిద్ధమవ్వడానికి ప్రణాళిక స్పష్టమైన లక్ష్యాలు నిర్ధారించుకోవాలి ఏ అంశాలను ఎక్కువగా చదవాలి, ఏ అంశాలు బలహీనంగా ఉన్నాయి అనే దానిపై దృష్టి పెట్టాలి.రోజువారీ, వారానికోసారి, నెలకు ఒకసారి రివిజన్ ప్లాన్ రూపొందించాలి.మానసిక ఒత్తిడిని తగ్గించడానికి చర్యలు యోగ సాధన: రోజూ ఉదయం/సాయంత్రం 15-30 నిమిషాలు యోగా చేయడం ద్వారా మానసిక ప్రశంతత పొందవచ్చు. ధ్యానం ద్వారా పరీక్ష భయం తగ్గించడానికి శ్వాస నియంత్రణ ధ్యానం చేయడం మంచిది.ఆటలు విశ్రాంతి బోధనలో విరామం తీసుకోవడం అవసరం. ఈ విరామ సమయంలో మీకు ఇష్టమైన ఆటలు లేదా శారీరక వ్యాయామం చేయండి. శరీరానికి ఉల్లాసాన్ని ఇచ్చే ఆటలు ఉపయోగపడతాయి. ప్రతిరోజూ కొంత సమయం మోడల్ పేపర్స్ లేదా మునుపటి ప్రశ్నాపత్రాలను ప్రాక్టీస్ చేయండి.సమయ పరిమితిని పాటిస్తూ పరీక్షలు రాయడం వల్ల సమయ నిర్వహణ మెరుగవుతుంది.పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం చాలా ముఖ్యం.అధిక ఒత్తిడి ఉన్నప్పుడు మధురమైన సంగీతం వినడం, నడకలు చేయడం సహాయపడతాయి.ఈ విధంగా, పరీక్షలో ఉత్తమ ఫలితాలను సాధించడానికి సరైన ప్రణాళికతో ముందుకు సాగాలి. విద్యార్థులందరూ పై సూచనలను పాటించి చదువులో భయపడకుండా చదివి ఉత్తీర్ణత సాధించాలని ఆరోగ్య విద్య బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మహేశ్వర చారి , పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి రాధాకృష్ణ



**టీ మీడియా, ఫిబ్రవరి 16, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 31వ వార్డ్ యందు రాజు సాగర్, చాంద్ పాషా,మజీద్, దగ్గర భగవంతు రెడ్డి కార్నర్, హనుమంతు, రత్నాకర్ రెడ్డి, కరెంట్ స్తంభాలకు కొత్త లైట్స్ , వైర్ లేని స్తంభాలకు వైర్ వేయడం జరిగింది. ఇట్టి పనినీ మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మిరాధాకృష్ణ దగ్గర ఉండి చేయించడం జరిగింది.

# ఆదాయంలో నంబర్ వన్ బీజేపీ

- ఏడీఆర్ నివేదిక

**టీ మీడియా ,ఫిబ్రవరి 17,న్యూ ఢిల్లీ :**

భారత్‌లో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించిన జాతీయ పార్టీ బీజేపీ నిలిచింది. దేశంలోని జాతీయ పార్టీలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన ఆదాయాల వివరాలతో 'అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్' ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం 2023-24లో బీజేపీకి ఏకంగా రూ.4,340.47 కోట్ల ఆదాయం వచ్చింది. భారత్‌లోని ఆరు జాతీయ పార్టీల మొత్తం ఆదాయంలో 74.57 శాతానికి సమానమైన ఆదాయాన్ని ఒక్క బీజేపీయే సంపాదించింది. కమలదళం తమ ఆదాయంలో కేవలం 50.96 శాతం (రూ.2,211.69 కోట్లు) నిధులనే ఖర్చు చేసింది. ఇదే వ్యవధిలో కాంగ్రెస్ పార్టీకి రూ.1,225.12 కోట్ల ఆదాయం రాగా, 83.69 శాతం (రూ.1,025.25 కోట్లు) నిధులను ఖర్చు



చేసింది.2023-24లో జాతీయ పార్టీలకు వచ్చిన విరాళాల ఆదాయంలో సింహభాగం ఎన్నికల బాండ్ల రూపంలోనే వచ్చింది. ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీకి అత్యధికంగా రూ.1,685.63 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.828.36 కోట్లు, ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.10.15 కోట్ల విరాళాలు అందాయి. ఈ మూడు జాతీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల ద్వారా రూ.2,524.13 కోట్ల డొనేషన్లు వచ్చాయి. బీజేపీ, కాంగ్రెస్, ఆప్‌ల మొత్తం ఆదాయంలో 43.36 శాతం ఎన్నికల బాండ్ల రూపంలోనే సమకూరింది. అయితే ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు విరాళాలను సేకరించే పద్ధతి అమలును నిలుపుదల చేస్తూ 2024 సంవత్సరం మే నెలలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.

### ఏడీఆర్ ఆర్‌టీఐ దరఖాస్తుతో వెల్లడి

ఎన్నికల బాండ్ల విరాళాల వివరాలను కోరుతూ ఏడీఆర్ సంస్థ దాఖలు చేసిన సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) దరఖాస్తుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాధానమిచ్చింది. దీని ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చిన రూ.4,507.56 కోట్ల విరాళాలను నగదుగా మార్చుకున్నాయి. ఇందులో అత్యధికంగా రూ.2,524.13 కోట్లను(55.99 శాతం) జాతీయ పార్టీలే విత్‌డ్రా చేసుకున్నాయి.కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా రూ.619.67 కోట్లను పాలనా వ్యవహారాలు, సాధారణ ఖర్చుల కోసం రూ.340.70 కోట్లను వెచ్చించింది. సీపీఎం తమ పార్టీపరమైన పాలనా వ్యవహారాలు, సాధారణ ఖర్చుల కోసం రూ.56.29 కోట్లను వెచ్చించింది. ఉద్యోగుల కోసం రూ.47.57 కోట్లను ఖర్చు చేసింది.

### విరాళాలు, ఆర్థిక సాయాల ద్వారా

2023-24 ఆర్థిక సంవత్సరంలో విరాళాలు, ఆర్థిక సాయాల ద్వారా దేశంలోని జాతీయ పార్టీలకు రూ.2,669.87 కోట్లు సమకూరాయి. ఇందులో కాంగ్రెస్‌కు రూ.58.56 కోట్లు, సీపీఎంకు రూ.11.32 కోట్లు వచ్చాయి. సీపీఎం, కాంగ్రెస్, బీజేపీల విరాళాలకు సంబంధించిన ఆడిట్ నివేదికలు సగటున 12 నుంచి 66 రోజులు ఆలస్యంగా కేంద్ర ఎన్నికల సంఘానికి అందాయి. జాతీయ స్థాయి రాజకీయ పార్టీల ఖర్చుల్లో ఎక్కువ భాగం ఎన్నికల వ్యయాలు, పాలనాపరమైన ఖర్చులే ఉండటం గమనార్హం.



## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**టీ మీడియా ఫిబ్రవరి 17, చిన్నంబావి:**

చిన్నంబావి మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, ఆధ్వర్యంలో తెలంగాణ మలి ఉద్యమ దశలో 14 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, దశాబ్ద కాలంగా ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపిన మహా మేధావి తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం తాను చేసిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేసిన మహోన్నత వ్యక్తి రైతుల గుండెల్లో తనకంటూ ముద్ర వేసుకున్న మన కేసీఆర్ ను కొని ఆడిన మాజీ జెడ్పిటిసి కెసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మీ కురుమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, తిరుపాలు, ఈశ్వర్ రెడ్డి, వెంకటస్వామి, పాండయ్య, కురుమయ్య, స్వాములు, రాజు, శివారెడ్డి, మేకల కృష్ణ వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యువ నాయకులు పాల్గొన్నారు



## ప్రజల సంక్షేమం అభివృద్ధియే కెసిఆర్ ధ్యేయం

- మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**

కెసిఆర్ కి తెలంగాణకు పేగుబంధం, రాష్ట్ర సాధన,రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధియే కెసిఆర్ ధ్యేయం. వృక్షార్చనతో గౌరవ కె.సి.ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. మాజీ మంత్రి సింగిరెడ్డి. వాసంతి నిరంజన్ రెడ్డి వారి వ్యవసాయ క్షేత్రంలో కె.సి.ఆర్ 71వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణను పాడిపంటలతో ఆకుపచ్చ తెలంగాణ చేసిన కె.సి.ఆర్ కృషికి గుర్తింపుగా కార్మికులతో కలసి మొక్కలు నాటి వృక్షార్చన చేపట్టి తమ ఆప్యాయత చాటుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 14ఏండ్ల సుదీర్ఘ పోరాటం రాష్ట్ర సాధన,రాష్ట్ర అభివృద్ధి ఒక్క కె.సి.ఆర్ కే సాధ్యమని అన్నారు. ప్రజలు కె.సి.ఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్నారు అని అన్నారు.



## వండర్ బుక్ వరల్డ్ రికార్డు అందుకున్న మజీ ఎమ్మెల్యే

**టీ మీడియా,ఫిబ్రవరి 17,గోదావరిఖని :**

రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఉద్యమ నేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం వినూత్నంగా సేవ కార్యక్రమాలు చేపట్టి వండర్ బుక్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కేసీఆర్ 71 వ జన్మదినం సందర్భంగా మెడికల్ కళాశాల ప్రభుత్వ దవాఖానలో 71 మందితో రక్తదాన శిబిరం చేపట్టారు. అదే విధంగా 71 మెక్కలు పంపిణీ చేశారు.అలాగే 71 మందికి సింగరేణి రిటైర్డ్ కార్మికులను సన్మానించి వండర్ బుక్ రికార్డు చోటు సాధించినట్లు ప్రకటించారు.

## చెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి

**టీ మీడియా,ఫిబ్రవరి17, ఎండపల్లి:**



చింత చెట్టుపై నుండి పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలం లోని శానబండ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కడారి లచ్చయ్య తండ్రి మల్లయ్య,48,కులం మున్నూరు కాపు,మృతుడు ఆదివారం, చింత చెట్టు ఎక్కి చింతకాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్రమైన గాయాలు కాగా అతనిని వెంటనే కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.మృతుడు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు అని మృతుని భార్య కడారి భాగ్య పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఉమాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎం అభ్యర్థిపై వీడని ఉత్కంఠ

- 20న ప్రమాణస్వీకారం
- 19న ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం

**టీ మీడియా ,ఫిబ్రవరి 17,న్యూ ఢిల్లీ:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు సన్నాహాలను ముమ్మరం చేయనుంది. ఢిల్లీ కొత్త %జవీ% ప్రమాణం ఈనెల 20న ఉంటుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. పార్టీ నేతను ఎన్నుకునేందుకు ఈనెల 19న బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ జాతీయ కార్యదర్శుల సమక్షంలో శాసనసభాపక్ష సమావేశాన్ని సోమవారమే నిర్వహించాలని తొలుత భావించినా తర్వాత



వాయిదావేశారు.ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీఎం రేసులో పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ న్యూఢిల్లీ స్థానంలో మాజీ సీఎం కేజ్రీవాల్‌పై విజయం సాధించిన పర్వేశ్‌వర్మ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అశీశ్ సూద్, రేఖా గుప్తాల పేర్లు కూడా ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉండనున్నట్లు సమాచారం. మొత్తంగా ఫిబ్రవరి 20న నూతన ప్రభుత్వం కొలువుదీరే అవకాశం ఉందని తెలుస్తోంది. రెండున్నర దశాబ్దాల తర్వాత ఢిల్లీలో అధికారం చేపడుతున్న నేపథ్యంలో రామ్‌లీలా మైదానంలో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు కాషాయ దళం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు, పారిశ్రామికవేత్తలు, సినీ తారలు, క్రికెటర్లు, సాధువులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిసింది.



## కేసీఆర్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 17,మేడ్చల్:**

తెలంగాణ రాష్ట్ర ప్రదాత బంగారు తెలంగాణ నిర్మాత, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## కెసిఆర్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 17, మేడ్చల్:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి సాకేత్ భూ సత్వ లో వృక్షార్చన (హరితహారం) కార్యక్రమంలో చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు,మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రావుతో కలిసి పాల్గొనడం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గంపార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు భారీ ఎత్తున్న పాల్గొని మొక్కలు నాటారు గౌడవెల్లి లోని మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.అలాగే గౌడవెల్లి లోని కృషి అనాధ ఆశ్రమంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను జరిపారు.అక్కడి వారితో కలిసి కేక్ కట్ చేసి కెసిఆర్ కి శుభాకాంక్షలు తెలియజేయడం తెలియజేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేయడం చేశారు.

## చదువులోరాణిస్తే బంగారు భవిష్యత్తు

- పాఠశాల ప్రిన్సిపాల్ జిత్తు

**టీ మీడియా ,ఫిబ్రవరి 17,కాప్రా :**



క్రీడలతో పాటు చదువులో రాణి స్తే.. బంగారుభవిష్యత్తు సాధ్యమవుతుందని పాఠశాల ప్రిన్సిపల్ పాధర్ జిత్తు అన్నారు. ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ టౌన్ లో నిర్వహించే 34వ సబ్ జూనియర్ కబడ్డీ ఇంటర్ డిస్టిక్ ఛాంపియన్షిప్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అహరోను , శరణ్య, నీతు, చౌహన్ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలకు చదువులతో పాటు ఆటలు ఆడటం శారీరక ఎదుగుదల దృఢంగా, ఫిట్గా ఆరోగ్యంగా ఉండడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పిల్లలు ఆటల పోటీల్లోరాణించాలని రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి దేశానికి మంచి పేరుతెచ్చే విధంగా ఆటల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్మార్గరేడు, సిస్టర్ షైనీ, పిఈ టి.రాకేష్, ఉపాధ్యాయులు సెలెక్ట్ అనే విద్యార్థులు పాల్గోన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు

**టి మీడియా,ఫిబ్రవరి 17,హైద్రాబాద్ బ్యూరో :**



రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన అర్జీలు, కులగణనతో పాటు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ-సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటోందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటోందని అధికారులు వివరణ ఇచ్చారు.వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్? ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.



## తబితా ఆశ్రమంలో కేసిఆర్ జన్మదినోత్సవం

**టీ మీడియా,ఫిబ్రవరి 17,గోదావరిఖని :**

రామగుండం 20వ డివిజన్ తాజా మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలొ సోమవారం తబితా ఆశ్రమంలొ తెలంగాణ రథసారథి కేసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు..జనం మెచ్చిన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సాకారం కోసం అలుపెరుగనిపోరాటం చేసిన ఉద్యమకారుడు, తెలంగాణ రథసారథి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలొ పని చేయడం గర్వంగా ఉందని,తెలంగాణలొ అన్ని రంగాలలొ అభివృద్దిని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని సమాంతరంగా తన పాలనలొ అందించిన ప్రజా పరిపాలకుడు,అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్.కె బాబూమియా, ఉప్పరి లక్ష్మన్,ముదిరాజ్, కె.కె.స్వామి,ఎస్.కె ఇర్ఫాన్,కె.కోమల తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న జిల్లెల

**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**



ఖిల్లా ఘణపురం మండలం రామ్ రామ్ పల్లె తాండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గోవింద నాయక్ భార్య మరోని మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆమె పార్తివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి గోవింద్ నాయక్ ను ఓదార్చడం జరిగింది. గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండమని మనోధైర్యం తెలిపారు. ఖిల్లా గణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.